


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
మే 27, 2024


సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## 13 నిమిషాలు యథాతథం

జయజయహే తెలంగాణ గీతంపై సీఎం రేవంత్ నిర్ణయం

బాణీలు, సంగీత కూర్పుపై అందెశ్రీ, కీరవాణిలతో చర్చ

2లో





మూడోసారి ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు దేశం నిర్ణయించింది

::: ప్రధాని మోదీ 2లో



'ముజ్రా' డాన్స్ ఇక్కడే జరిగిందా?..

::: మోదీ వ్యాఖ్యలపై ఖర్గే 2లో



జమ్మూకశ్మీర్ విషయంలో

చేయబోయేది అదే..: అమిత్‌షా 2లో

# ఆ విమర్శల్లో నయాపైసా నిజం లేదు: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

విపక్షాల విమర్శలకు ఉత్తమ్ కుమార్ కౌంటర్

మహేశ్వర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు కట్టిపెట్టాలని హితవు

ఢిల్లీకి డబ్బులు పంపించే సంస్కృతి బీజేపీదేనని విమర్శలు



తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విపక్షాలపై ధ్వజమెత్తారు. హైదరాబాదు గాంధీ భవన్ లో ఆయన మీడి యాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు చేస్తున్న విమర్శల్లో నయాపైసా నిజం లేదని అన్నారు. అవాస్తవాలను ప్రచారం చేస్తూ, అవే నిజమని నమ్మించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, బాధ్యత లేకుండా ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పౌరసరఫరాల విభాగం రూ.58 వేల కోట్లు అప్పులు చేసిందని, అందులో రూ.11 వేల కోట్ల మేర నష్టాలేనని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలోనూ గత పాలకులు రూ.20 కోట్ల విలువైన ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్దే వదిలేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తాము ఈసారి ముందుగానే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని, రైతులకు చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరిగింది రూ.200 కోట్లేనని, అలాంటిది రూ.2,000 కోట్ల అవినీతి జరిగిందని ఎలా అంటారని ఉత్తమ్ మండిపడ్డారు. నేను ఉత్తమ్ కుమార్ రెడ్డిని... నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని ఆగ్రహం వెలిబుచ్చారు. రాష్ట్ర ంలో తాను యూ ట్యాక్స్ వసూలు చేస్తున్నానంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి అంటున్నారని ఉత్తమ్ కుమార్ మండిపడ్డారు. వినతిపత్రాలు ఇవ్వాలంటూ సీఎం అపాయింట్ మెంట్ తీసుకుని, తీరా సీఎం చాంబర్లోకి వెళ్లాక ల్యాండ్ సెటిల్మెంట్ గురించి మాట్లాడింది ఎవరని ఎద్దేవా చేశారు. తాను వెయ్యి కోట్లు తీసుకున్నట్టు ఆరోపిస్తు న్నారని, బీజేపీ శాసనసభాపక్ష పదవి కోసం ఆయనే ఢిల్లీకి డబ్బులు పంపారేమో అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీకి డబ్బులు పంపే సంస్కృతి బీజేపీకే ఉందని, ఇకనైనా మహేశ్వర్ రెడ్డి నీచపు మాటలు మానుకోవాలని హితవు పలికారు.



2లో

## తీరం దాటిన రెమాల్

అర్ధరాత్రి తరువాత బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ మధ్య..

బెంగాల్‌లో అత్యంత భారీ వర్షాలు..

పలు విమాన, రైలు సర్వీసులు రద్దు

ఏపీలో పొడి వాతావరణం..

2 నుంచి 4 డిగ్రీలు పెరగనున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు


## పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ నేడు

వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఉపఎన్నిక

ఉదయం 8 నుంచి సాయంత్రం 4 దాకా పోలింగ్

52 మంది అభ్యర్థులు.. 4.63 లక్షల మంది ఓటర్లు






2లో

## గల్లీ మే లూటో.. ఢిల్లీ కో భేజో..!

రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి పాల్పడిన కాంగ్రెస్.. ధాన్యం సేకరణ, సన్నబియ్యం సరఫరాలో అవినీతి

నాలుగు ప్రైవేటు సంస్థలతో మిల్లర్లకు బెదిరింపులు.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : కేటీఆర్


# తీరం దాటిన రెమాల్



విశాఖపట్నం: తీవ్ర తుపానుగా బలుపడిన రెమాల్ ఆదివారం అర్ధరాత్రి తర్వాత పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటింది. అంతకుముందు తీవ్ర తుపాను గంటకు 16 కిలోమీటర్ల వేగంతో ఉత్తర బంగాళాఖాతం నుంచి తీరం వైపు పయనించింది. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు విపత్తు నిర్వహణ కోసం భారీ ఎత్తున ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలకు ఉపక్రమించాయి. తుపాన్ ప్రభావం మన రాష్ట్రంపై అంతగా లేకపోయినా.. దీని కారణంగా రాష్ట్రంలో తేమ మొత్తం పోయింది. పొడి వాతావరణం ఏర్పడింది. దీనికితోడు ఏపీ, యానాంలో పశ్చిమదిశగా గాలులు వీస్తుండటంతో ఉక్కపోత మరింత ఎక్కువ కానుంది. రాబోయే రెండురోజులు కోస్తా, రాయలసీమల్లో పొడి వాతావరణం ఏర్పడుతుందని, గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణశాఖ తెలిపింది. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమల్లో ఒకటిరెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రెండురోజుల తర్వాత ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని వెల్లడించారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతం, మధ్య బంగాళాఖాతం, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లోకి రుతుపవనాలు విస్తరించాయి. నైరుతి ఈ నెల 31 నాటికి కేరళలోకి ప్రవేశించేందుకు అవకాశాలు కనిపిస్తున్నాయని ఏపీ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

## ఆర్వో సీల్‌లేని పోస్టల్ బ్యాలెట్లపై స్పష్టత ఇచ్చిన ఈసీ

రిటర్నింగ్ అధికారి సీల్ (ముద్ర) లేని పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు విషయంలో నెలకొన్న అనిశ్చితిపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. ఆర్వో సీల్ లేకపోయినప్పటికీ పోస్టల్ బ్యాలెట్లను తిరస్కరించవద్దని ఈసీ నిర్దేశించింది. ఆర్వో సీల్ లేకపోయినా... ఆర్వో సంతకం ఉంటే ఆ పోస్టల్ బ్యాలెట్లు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అయితే, ఫారం-13ఏ లో అన్ని వివరాలతో పాటు ఆర్వో సంతకం కూడా ఉండాలి... అప్పుడే చెల్లుబాటు అవుతాయని పేర్కొంది. ఒకవేళ ఫారం-13ఏ లో ఓటరు సంతకం, ఆర్వో సంతకం, బ్యాలెట్ సీరియల్ నెంబరు లేకపోతే ఆ పోస్టల్ బ్యాలెట్ ను తిరస్కరించవచ్చు అని ఈసీ వివరించింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో ఈసీ జారీ చేసిన తాజా మార్గదర్శకాలను ఏపీ సీఈవో ముఖేశ్ కుమార్ మీనా జిల్లాల రిటర్నింగ్ అధికారులకు పంపించారు.



# 13 నిమిషాలు యథాతథం

### జయజయహే తెలంగాణ గీతంపై సీఎం రేవంత్ నిర్ణయం

### బాణీలు, సంగీత కూర్పుపై అందెశ్రీ, కీరవాణిలతో చర్చ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రముఖకవి అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగా ణ' ను యథాతథంగా ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. 13 నిమిషాల నిడివి గల ఆ పాట సాహిత్యం, ప్రతి చరణం అలాగే కొనసాగించాలని స్పష్టం చేశారు. 'జయజయహే తెలంగాణ గేయానికి బాణీలు, సంగీతకూర్పుపై ఆదివారం ఓ స్టూడియోలో గేయ రచయిత అందెశ్రీ, సంగీత ద ర్శకుడు కీరవాణి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి బోరెడ్డి అయోధ్యరెడ్డిలతో రేవంత్ సమావేశమయ్యారు. ఈ భేటీలో అందెశ్రీ, కీరవాణిలకు ఆయ న పలు సూచనలు చేశారు. వాటికి అనుగుణంగా మార్పుల అనంతరం మరోమారు సమావేశమై గేయానికి తుది రూపం ఇవ్వాలని నిర్ణయించారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై 13 నిమిషాలు గేయం ఆలపించడం అతిథులకు ఇబ్బంది కలిగిస్తుందేమోననే అభిప్రాయంతో షార్ట్ వర్షన్ రూపొందించాలనే అభిప్రాయం చర్చకు వచ్చిందని, ఈ షార్ట్ వర్షన్ బాధ్యత అందెశ్రీకి అప్పగించారని తెలుస్తోంది.

## మూడోసారి ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు దేశం నిర్ణయించింది: ప్రధాని మోదీ



జూన్ 4న మరోసారి మోదీ సర్కారు కొలువుదీరడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఇప్పటికే ముగిసిన ఆరు దశల ఎన్నికల పోలింగ్‌లో దేశం ఈ మేరకు నిర్ణయించిందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ-ఎన్డీయే కూటమి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. సదుద్దేశాలు, విధానాల కారణంగా బీజేపీ-ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని మూడోసారి ఏర్పాటు చేయాలని దేశం నిర్ణయించుకుం దని ఆయన వ్యాఖ్యానించారు ఈ మేరకు ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్ లోక్‌సభ నియో జకవర్గంలో బీజేపీ బహిరంగ సభలో ప్రధా ని నరేంద్ర మోదీ మాట్లా డారు. ఇండియా కూటమి మతపం ్మైనదిగా, కులపరమ్మై నదిగా దేశం అర్థం చేసుకుందని ప్రధాని మోదీ ఆరోపించారు. ముస్లింలకు రిజర్వే షన్లు కల్పించేందుకు గానూ రాజ్యాంగాన్ని మార్చాలని వారు నిర్ణయించుకున్నారని మోదీ ఆరోపించారు.

# ఆ విమర్శల్లో నయాపైసా నిజం లేదు: ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### విపక్షాల విమర్శలకు ఉత్తమ్ కుమార్ కౌంటర్

### మహేశ్వర్ రెడ్డి తప్పుడు ఆరోపణలు కట్టిపెట్టాలని హితవు

### ఢిల్లీకి డబ్బులు పంపించే సంస్కృతి బీజేపీదేనని విమర్శలు



తెలంగాణ పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విపక్షాలపై ధ్వజమెత్తారు. హైదరాబాదు గాంధీ భవన్ లో ఆయన మీడి యాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఆ రెండు పార్టీలు చేస్తున్న విమర్శల్లో నయాపైసా నిజం లేదని అన్నారు. అవాస్తవాలను ప్రచారం చేస్తూ, అవే నిజమని నమ్మించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, బాధ్యత లేకుండా ఇలా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పౌరసరఫరాల విభాగం రూ.58 వేల కోట్లు అప్పులు చేసిందని, అందులో రూ.11 వేల కోట్ల మేర నష్టాలేనని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలోనూ గత పాలకులు రూ.20 కోట్ల విలువైన ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్దే వదిలేశారని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. తాము ఈసారి ముందుగానే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని, రైతులకు చెల్లింపులు కూడా వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు జరిగింది రూ.200 కోట్లేనని, అలాంటిది రూ.2,000 కోట్ల అవినీతి జరిగిందని ఎలా అంటారని ఉత్తమ్ మండిపడ్డారు. నేను ఉత్తమ్ కుమార్ రెడ్డిని... నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు అని ఆగ్రహం వెలిబుచ్చారు. రాష్ట్ర ంలో తాను యూ ట్యాక్స్ వసూలు చేస్తున్నానంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి అంటున్నారని ఉత్తమ్ కుమార్ మండిపడ్డారు. వినతిపత్రాలు ఇవ్వాలంటూ సీఎం అపాయింట్ మెంట్ తీసుకుని, తీరా సీఎం చాంబర్లోకి వెళ్లాక ల్యాండ్ సెటిల్మెంట్ గురించి మాట్లాడింది ఎవరని ఎద్దేవా చేశారు. తాను వెయ్యి కోట్లు తీసుకున్నట్టు ఆరోపిస్తు న్నారని, బీజేపీ శాసనసభాపక్ష పదవి కోసం ఆయనే ఢిల్లీకి డబ్బులు పంపారేమో అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఢిల్లీకి డబ్బులు పంపే సంస్కృతి బీజేపీకే ఉందని, ఇకనైనా మహేశ్వర్ రెడ్డి నీచపు మాటలు మానుకోవాలని హితవు పలికారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ నేడు

### వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో ఉపఎన్నిక

### ఉదయం 8 నుంచి సాయంత్రం 4 దాకా పోలింగ్

### 52 మంది అభ్యర్థులు.. 4.63 లక్షల మంది ఓటర్లు





హైదరాబాద్, మే 26 : ఉమ్మడి నల్లగొండ - వరంగల్- ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికకు సోమవారం పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. మూడు జిల్లాల్లో కలిపి 4,63,839 మంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తిచేసింది. మొత్తం 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నిక బ్యాలట్ పేపర్ ద్వారా నిర్వహిస్తారు. బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. దీంతో పెద్ద సైజు బ్యాలెట్ పేపర్ వినియోగించారు. వీటికోసం జంబో బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నారు. మూడు వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. పోలింగ్ సిబ్బందికి ఆదివారం ఎన్నికల సామగ్రి అందించి ఆయా పోలింగ్ కేంద్రాలకు పంపించారు. ఒక పోలింగ్ కేంద్రంలో సగటున 800 మంది ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. పట్టణాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పోలింగ్ సెంటర్లను ఏర్పాటు చేశారు. 283 పోలింగ్ కేంద్రాల్లో 800 మంది కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్నారు. మొదట 600 పోలింగ్ కేంద్రాలే ఏర్పాటు చేయాలనుకున్నా.. భూపాలపల్లి జిల్లాలో మూడు, ములుగు జిల్లాల్లో రెండు పోలింగ్ కేంద్రాలను మారుమూల ప్రాంతాల ఓటర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. ఈ ఎన్నికలో నోటా ఆప్షన్ ఉండదు. వచ్చే నెల 5న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓట్లను లెక్కించనున్నారు. ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పోలీసు బందోబస్తును ఏర్పాటుచేశారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటర్లుగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సోమవారం స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా ఎన్నికల కమిషన్ మంజూరు చేసింది. ప్రైవేటు సంస్థలు, కార్యాలయాల్లో పనిచేసే వారు ఓటు హక్కు వినియోగించుకునేలా పనివేళల్లో వెసులుబాటు కల్పించాలని ఆయా సంస్థలకు సూచించింది.



## 'ముజ్రా' డాన్స్ ఇక్కడే జరిగిందా?.. మోదీ వ్యాఖ్యలపై ఖర్గే

సాసారామ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలను ఉద్దేశించిన చేసిన 'ముజ్రా' డాన్స్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీహార్ ప్రజలను మోదీ అవమానిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నేత, మహాఘట్‌బంధన్ అభ్యర్థి మనోజ్ కుమార్ తరఫున బీహార్‌లోని సాసారామ్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఖర్గే మాట్లాడుతూ, ముజ్రా డాన్స్ ఇక్కడే జరిగినట్టు ప్రధాని మాట్లాడటం బీహార్ ప్రజలను మోదీ అవమానిం చడమేనని అన్నారు. శుక్రవారంనాడు బీహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ "ముజ్రా" వ్యాఖ్యలు చేశారు.

# గల్లీ మే లూటో.. ఢిల్లీ కో భేజో..!

### రూ.వెయ్యి కోట్ల కుంభకోణానికి పాల్పడిన కాంగ్రెస్.. ధాన్యం సేకరణ, సన్నబియ్యం సరఫరాలో అవినీతి

### నాలుగు ప్రైవేటు సంస్థలతో మిల్లర్లకు బెదిరింపులు.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి : కేటీఆర్




హైదరాబాద్, మే 26 : కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కామ్‌లు అనే మాటను రాష్ట్రంలో నిజం చేసి చూపారని, పౌర సరఫరాల శాఖలో వెయ్యి కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఆరోపించారు. ప్రైవేటు సంస్థలతో రాష్ట్రంలోని మిల్లర్లపై బెదిరింపులకు పాల్పడి మనీ లాండరింగ్ చేశారని, ఆ మొత్తాన్ని సీఎం పేషీ, ఢిల్లీ పెద్దలకు పంపారన్నారు. ఇది చూస్తుంటే 'గల్లీమే లూటో.. ఢిల్లీకో భేజో' అన్నట్లు కాంగ్రెస్ నేతల తీరు ఉందన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ధాన్యం సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ ఈ ఏడాది జనవరి 25న కమిటీ ఏర్పాటు చేసి, అదే రోజు విధి విధానాలు ఖరారు చేసి టెండర్లు పిలిచారన్నారు. అప్పటికే మిల్లర్లు క్వింటాలు ధాన్యానికి రూ.2,100 ఇచ్చేందుకు ముందుకొచ్చినా వారిని కాదన్నారన్నారు. దాని కంటే తక్కువగా రూ.1,850 నుంచి రూ.2,030 మధ్య రేటు నిర్ణయించి తమకు అనుకూలైమన నాలుగు కంపెనీలకు టెండర్లు వచ్చేలా చూశారన్నారు. కేంద్రీయ భండార్, ఎల్‌జీ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ కంపెనీ, నాకాఫ్ అనే సంస్థలు టెండర్లు దక్కించుకున్నాయన్నారు. కేంద్రీయ బండార్ సంస్థను తమ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెడితే దానికి నిబంధనల్లో మినహాయింపు ఇచ్చారన్నారు. ఇలా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి నాలుగు కంపెనీలు రూ.750 కోట్లు మిల్లర్ల నుంచి అదనంగా వసూలు చేశాయన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలకు సన్నబియ్యం సరఫరాలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్‌కు పాల్పడుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఆ నాలుగు సంస్థలకే ఈ టెండర్లు కూడా కట్టబెట్టారన్నారు.



## జమ్మూకశ్మీర్ విషయంలో చేయబోయేది అదే..: అమిత్‌షా

ఆర్టికల్ 370 రద్దు నాటి నుంచి రాష్ట్రపతి పాలనలో ఉన్న జమ్మూకశ్మీర్ ప్రాంతానికి త్వరలోనే రాష్ట్ర హోదా కల్పిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. లోక్ సభ ఎన్నికల ఆరో విడతలో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఎంపీ స్థానాలకు ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం కశ్మీర్ విషయంలో అనుసరించిన విధానం సరైనదేనని ఇది నిరూపిస్తోందని చెప్పారు. ఇది ఎన్డీయే ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయమని వ్యాఖ్యానించారు. ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల ఆరో విడత పోలింగ్ పూర్తయిన నేపథ్యంలో అమిత్ షా తాజాగా ప్రముఖ వార్తాసంస్థ పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్ కు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. జమ్మూకశ్మీర్ లో లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా జరగడంపై హర్షం వ్యక్తం చేశారు.



## రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాడారపు అనిల్ కుమార్(22)అనే యువకుడు కడెం వెళ్లి వస్తుండగా ప్రమాదానికి గురి అయ్యి ప్రాణాలు కోల్పోయాడు.మృత్తునికి భార్య,7 నెలల కూతురు ఉన్నారు.విషయం తెలుసుకున్న రాయికల్ కు చెందిన ఇన్నోవేటర్స్ వెల్ఫేర్ సొసైటీ గ్రూప్ సభ్యులు చలించి మృతుని కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరం అని వాహనాలు నడిపే వారు జాగ్రత్తగా నడపాలని, హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు అని అన్నారు.దాతలు ఎవరైనా స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, మా గ్రూప్ తరుపున ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాశిరెడ్డి మారుతీ, మహర్షి,రాజేష్, అవినాష్,రఘువంశీ సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## కీ.శే నీళ్ల నరసింహ గౌడ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్, కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంనికి చెందిన కీ,శే నీళ్ల నరసింహ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నీళ్ల లింగస్వామి గౌడ్ ,నీళ్ల అశోక్ గౌడ్, నీళ్ల రమేష్ గౌడ్, వారి యొక్క వ్యవసాయ క్షేత్రంలో వారి తండ్రి కీ,శే నీళ్ల నరసింహ గౌడ్ తండ్రి విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ కళాశాలల, కమిటీ అధ్యక్షులు రాపర్తి సురేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఉప్పల లింగస్వామి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి తండ్రి చనిపోతే చావు ఖర్చుల కు కూడా తగాదాలు పడే అన్నదమ్ములు ఉన్న ఈ రోజుల్లో తండ్రి మీద ప్రేమతో ముగ్గురు అన్నదమ్ములు తమ తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఢిల్లీ వెంకట్ గౌడ్ ,నీళ్ల నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, పాశం రాము ,అందే నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల వార్తా మిర్రర్:అందరూ కలిసి ఒకేచోట చదువుకున్నారు. చదువు పూర్తై ఎవరి జీవితాల్లో వారు స్థిరపడిపోయారు. 25 ఏళ్ల తరువాత అందరూ ఒకేచోట కలిశారు. ఆనాటి చదువుకున్న రోజులని గుర్తుచేసుకుని చదువు నేర్పిన గురువులని సన్మానించుకున్నారు.చిట్యాల జెడ్పీ హైస్కూల్ లో 1997-98 సం. 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని స్థానిక లక్ష్మి పాపిరెడ్డి ఫంక్షన్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. పదో తరగతి పూర్తయ్యి 25 ఏళ్లు అయిన సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలు, అనుభూతులను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపి చదువు నేర్పిన గురువులు గురువా రెడ్డి, బిక్షం,నరసింహ చారి, యాదయ్య,మల్లికార్జున్ లని సన్మానించారు.ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు వరకాంతం కిరణ్ రెడ్డి,వీర్ల వెంకటేశ్వర్లు,దేవిరెడ్డి నరేందర్ రెడ్డి, గండూరి శ్రీనివాస్, సైదులు ,శ్రీనివాస్ రెడ్డి, లలిత, ప్రవీణ,అపర్ణ,వనజ,సుజాత, సునీత, ధనలక్ష్మి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.



## కీ.శే నీళ్ల నరసింహ గౌడ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంనికి చెందిన కీ,శే నీళ్ల నరసింహ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు నీళ్ల లింగస్వామి గౌడ్ ,నీళ్ల అశోక్ గౌడ్, నీళ్ల రమేష్ గౌడ్, వారి యొక్క వ్యవసాయ క్షేత్రంలో ప్రతిష్టించిన వారి తండ్రి కీ,శే నీళ్ల నరసింహ గౌడ్ తండ్రి విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ సికీలమెట్ల శ్రీహరి, స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్ , వడ్డేపల్లి రాములు, పాశం రాము , తదితరులు పాల్గొన్నారు

# డొనేషండ్ల పేరుతో లక్షల్లో వసూళ్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26 రాష్ట్రంలో విద్య ఇప్పటికే వ్యాపారంగా మారింది. భారీ స్థాయిలో ఫీజులు గుంజడమే కాకుండా పలు కాలేజీల యాజమాన్యాలు డొనేషన్ల పేరుతో వసూలు చేస్తుండడంతో సామాన్యుల నడ్డి విరుగుతోంది.ఈ డొనేషన్ల ప్రక్రియ ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో యథేచ్ఛగా సాగుతోంది.లక్షల్లో వసూలు చేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా పలు యాజమాన్యాలు ఈ దందాను కొనసాగిస్తున్నాయి. మార్కెట్ లో లేని కొరతను సృష్టించి విద్యార్థులను అయోమయానికి గురి చేసి తమ కాలేజీల్లో చేర్చుకునేలా చేయడంతో పాటు వారి నుంచి డొనేషన్లను లాగుతోంది. రోజుకో రేటుతో విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయి. దీంతో డబ్బున్నోళ్లకే చదువులు అన్నట్లుగా పరిస్థితి మారింది. సామాన్యుల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతోంది.రాష్ట్రంలో వృత్తి విద్యా కోర్సులైన ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 70 శాతం సీట్లు భర్తీ చేయాల్సి ఉంది. మిగతా 30 శాతం సీట్లను యాజమాన్య కోటా కింద భర్తీ చేస్తారు. 'ఏ' కేటగిరీ సీట్లను ఎంసెట్ పరీక్ష నిర్వహించి కన్వీనర్ కోటా ద్వారా ఎంసెట్ ర్యాంక్ ఆధారంగా ప్రభుత్వమే అడ్మిషన్లు చేపడుతుండగా, 'బీ' కేటగిరీ సీట్లను ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను అనుసరించి కళాశాల యాజమాన్యాలు అడ్మిషన్లు చేపట్టాల్సి ఉంటుంది. కానీ పలు కాలేజీల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యా వ్యాపారానికి తెరలేపుతున్నారు. గతంలో కోర్టులు ఇచ్చిన ఉత్తర్వులు, ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉన్న లోపాలను ఆసరా చేసుకుని పలు యాజమాన్యాలు నిబంధనలను బేఖాతరు చేస్తున్నాయి. మార్గదర్శకాలను విస్మరిస్తూ యాజమాన్య కోటా సీట్లకు బహిరంగంగా లక్షల్లో డొనేషన్లు వసూళ్లు చేస్తూ కోట్లలో తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. నిబంధనలకు తిలోదకాలిస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రైవేటు యాజమాన్యాలు ఒక్కో విద్యార్థిపై లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తూ మరోవైపు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నట్లు పేపర్ ప్రకటనలు చేస్తుండటం గమనార్హం. రికార్డుల కోసం ప్రభుత్వానికి తప్పుడు డాక్యుమెంట్లు సమర్పిస్తూ కాసుల కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎంసెట్ ఫలితాల ఆధారంగా కన్వీనర్ కోటా సీట్ల భర్తీ అనంతరం నోటిఫికేషన్ విడుదల చేసి ప్రతిభ ఆధారంగా కేటాయించాల్సిన బీ కేటగిరీ సీట్లను ఎంసెట్



పరీక్ష నిర్వహించకముందే మార్కెట్‌లో పోటీ లేకున్నా.. కృత్రిమ కొరతను సృష్టించి రోజుకో రేటుతో విద్యను వ్యాపారంగా మారుస్తున్నాయి. కాగా అక్రమంగా డొనేషన్లు వసూలు చేయడంపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి

అక్రమంగా డొనేషన్లు వసూళ్లు చేస్తున్న కాలేజీలపై క్రిమినల్ కేసులు పెట్టాలి. కొన్ని యాజమాన్యాలు నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. అడ్మిషన్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి నిబంధనలు ఉల్లంఘించిన కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి. మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి కూడా అప్లికేషన్ తీసుకోవాలి. మొదటి ప్రయారిటీలో జేఈఈ ర్యాంకర్ లను, తర్వాత ఎంసెట్, ఇంటర్ మార్కులను పరిగణలోకి తీసుకోవాలి. కానీ యాజమాన్యాలు ఇవేవీ పట్టించుకోవట్లేదు. నోటిఫికేషన్ టైంలోనూ దరఖాస్తులను స్వీకరించడం లేదు. తీసుకున్నా వాటిని పక్కన పడేస్తున్నారు. గత ఏడాది ఈ అంశాలపై ఫిర్యాదు చేయడంతో ఉన్నత విద్యామండలి స్పందించి యాజమాన్యాలు అప్లికేషన్ తీసుకోకుంటే తమకు సమర్పించాలని ఆదేశాలిచ్చింది. అయినా తప్పుడు వివరాలతో కాలేజీలు గట్టెక్కుతు న్నాయి. దీంతో మెరిట్ విద్యార్థులు కూడా కోరుకున్న కాలేజీల్లో సీట్లు పొందలేక పోతున్నారు.

# రైతులను దోచుకుంటున్నారు

## -సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

## -వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శన

మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలో అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్, కొనుగోలుదారులందరూ కలిసి రైతులను నిలువునా దోచుకుంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల సందర్శనలో భాగంగా ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలోని భీమారం మండలంలోని పలు గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిపిఎం పర్యటనలో అనేక కఠోర వాస్తవాలు సిపిఎం బృందం దృష్టికి రావడం జరిగిందని తెలిపారు భీమారం మండలంలో వడ్ల కొనుగోలు మందకొండిగా జరగడంతో రైతులు బిక్కు బిక్కుమంటూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వారాల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. పాలకుల, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు అనేక ఇబ్బందులు అనుభవిస్తున్నారని ఆరోపించారు. రైతు కళ్ళల్లో సంతోషాన్ని నింపుతామన్న పాలకుల మాటలు, గత ప్రభుత్వ పాలకుల మాటలకు ఏమాత్రం తీసుకొని విధంగా నీటి మూట లాగానే మిగిలిపోతున్నాయని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో ఎక్కడికక్కడ విపరీతమైన నిలువు దోపిడి పెరిగిపోయిందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఉన్న, ఆ ధాన్యాన్ని విడిచిపెట్టి, చుట్టుపక్కల గ్రామాలలో 17,18 వందల లెక్కన తక్కువ ధరకు రైతులు దగ్గర వడ్లను కొనుగోలు చేస్తున్నారని, కానీ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్ల రాశులు మాత్రం



కొనడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించేందుకు లారీలు లేవనే కుంటి సాకులు చెబుతున్న వారు, గ్రామాల్లో కొనుగోలు చేస్తున్న ధాన్యానికి తరలించడానికి లారీలు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. ఈ విషయమై రైతులు నిలదీస్తే, కక్ష్య సాధింపు చర్యలు చేస్తూ, కల్లలా వైపే రావడం మానేస్తున్నారన్నారు. తాటిపత్రి మొదలుకొని ప్రతి చిన్నది రైతులే కొనుగోలు చేయాలని, చివరికి లోడై మిల్లు వరకు వెళ్లిన, ఆ మిల్లరు చెప్పిన ప్రకారం వినకపోతే వడ్లు కొనలేని పరిస్థితి రైతన్నలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గోడును జిల్లాలోని ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా స్పందించి, రైతుల గోడును పట్టించుకుని, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులు జరుగుతున్న దోపిడి పై మే 27న చలో కలెక్టరేట్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, బోడెంకి చందు, నాయకులు లస్మయ్య, దుర్గం బొంద్యాలు, రైతులు పాల్గొన్నారు.

# డాక్టర్ వెంకట్ రెడ్డి ని సన్మానించి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సంఘం

## ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న పాల్వాయి వెంకట్ రెడ్డి ని అభినందించిన దళితరత్న బుర్రి వెంకన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి:

పీఏ పల్లి మే 26 వార్త మిర్రర్ :నల్గొండ జిల్లా పీఏ పల్లి లో బాబా సాహెబ్ అంబేద్కర్ చేత స్థాపించబడిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ దేవరకొండ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా సూర్య హాస్పిటల్ యాజమాన్యం పీఏపల్లి మండలంలోని పలు గ్రామాలలో నిరుపేదలకు ఎలాంటి ఫీజు లేకుండా వైద్య సేవలు బీపీ షుగర్ ఈసీజీ వారికి తాత్కాలిక మందులు అందిస్తున్నటువంటి సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డిని ఆదివారం నాడు తిరుమలగిరిలో క్యాంపు నిర్వహణలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం డైరీని ఔకరణ చేసి శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న బుర్రి వెంకన్న డివిజన్ కన్వీనర్ చిట్యాల గోపాల్ పాల్గొన్నారు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి. మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలైనటువంటి



మీరు పేదలకు మా హాస్పటల్ ద్వారా ఏపల్లి మండలంలోని గ్రామాలలో క్యాంపు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుధాకర్ రెడ్డి దుగ్యాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. నార బోయిన నారాయణ వాసుదేవరెడ్డి తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు..

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు కావాలో- విధ్వంసకుడు కావాలో విద్యావంతులే ఆలోచించాలి

## జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ పిలుపు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి వరంగల్ ఖమ్మం నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు కావాలో, విధ్వంసకుడు కావాలో విద్యావంతులు, విద్యార్థులు, ఆలోచించి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని తెలిపారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు, యువకుడు, బిట్స్ పిలాని గోల్డ్ మెడలిస్ట్, ఉన్నత ఉద్యోగాలు వదిలి రాజకీయాల్లోకి వచ్చిన రాకేష్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి భారీ గెలిపించాలని కోరారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



# నాగార్జున నరసింహ చారి కి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం నేరడ గ్రామంలో నాగార్జున నరసింహ చారి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం నాడు మరణించడం జరిగింది. ఆయన పార్థివ దేహాన్ని సిపిఎం నాయకులు సందర్శించి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది అనంతరము కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్య కల్లూరి కుమారస్వామి కందగట్ల గణేష్ పోలోజు ఈశ్వర చారి పెందోట శంకరాచారి చేన్నోజు పాండు చెన్నోజు కృష్ణ చారి చేన్నోజు లక్ష్మీనారాయణ చెన్నోజు విష్ణుమూర్తి చేన్నోజు వెంకటాచారి చెన్నోజు సత్యనారాయణ మారోజు యాదగిరి చారి చెన్నోజు వీరమాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి నిస్సహాయ నిరుపేద కుటుంబాలు ఎలాంటి ఆపదలో ఉన్న వారికి అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ ఉండి, వారికి సహాయ సహకారాలు అందజేస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. పట్టణానికి చెందిన పరమేష్ డయాలసిస్ వ్యాధితో బాధపడుతుండగా, సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పరమేశ్ స్వగృహంలో ఆయన కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం, నిత్యవసర సరకులు అందజేశారు. ఈసందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అజీమొద్దీన్ మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయిన తర్వాత పరమేష్ పిల్లలకు బ్యాగులు, పాఠ్యపుస్తకాలు తదితర వాటిని సొసైటీ తరపున అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన టిఎంటి మేనేజర్ రాధ, రవీందర్, అజయ్, సాయి, ఆనంద్, తదితర దాతలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పరమేష్ కుటుంబానికి ఇప్పుడు దాతల సహకారం ఎంతో అవసరమని, ఎవరైనా దాతలు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే ఎవరైనా ఆపద ఉంటే, తమ సొసైటీ ని సంప్రదిస్తే, తోచిన విధంగా సహాయ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, కార్యదర్శి గాండ్ల సంజీవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్, సభ్యులు చరణ్, నాగరాజు, చింటూ, షారుక్, రాకేష్, రాజు, అజయ్, పృధ్వీ లు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న రామాజిపేట యువత అనాధ శవానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామానికి చెందిన మంద భాజమ్మ అనే వృద్ధురాలు శనివారం చనిపోగా ఆమెకు ముందు వెనక ఎవరు లేనందున అంత్య క్రియలు నిర్వహనకు గ్రామానికి చెందిన దుగ్యాల లక్ష్మీ పతి రావు, కోల శ్రీనివాస్, దుగ్యల రమాపతి రావు,బెక్కం మౌళి, బెక్కం రాజేష్ ఎల్లెంకి గంగాస్వామి,సుద్దాల రమేష్, కండ్లపెల్లి అశోక్, వట్టిమల్ల శ్రీనివాస్(ఎన్.ఆర్.ఐ),మర్రి తిరుపతి, బొమ్మకంటి అనిల్,కోల అరవింద్,బట్టు రవీందర్, రాజారం,ఏనుగంటి రాములు వట్టిమల్ల శ్రీనివాస్ లు ఆర్థిక సహాయం చేసి అంత్య క్రియల నిర్వహణ కు కృషి చేశారు, మానవత్వం తో ముందుకు వచ్చి అనాధ శవానికి అండగా నిలిచిన వీరిని గ్రామ ప్రజలు అభినందించారు.



## కుమ్మరి సంఘం ఆద్వర్యంలో సంజీవ్ కు ఘన సన్మానం

మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి మందమర్రి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను ఆదివారం పట్టణంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంజీవ్ కు కుమ్మరి సంఘం రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, సంజీవ్ నాయకత్వంలో ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు సారం శంకరయ్య పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించండి

మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియాలోని కేకే 5 గని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు డిమాండ్ చేశారు. శనివారం వారు గనిని సందర్శించారు. ఈసందర్భంగా వారు కార్మికులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి, తెలుసుకున్నారు. అనంతరం గని మేనేజర్ తో సమావేశమై, సమస్యలపై చర్చించారు. త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తారని మేనేజర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, గని పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మే 26 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం జిలేపల్లి గ్రామానికి చెందిన సంకపెల్లి కొండల్ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్.వారితో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, తాటికొల్ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి బాల నారాయణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నియోజక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సంకేపల్లి యాదవెందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, ధనరాజ్ యాదవ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం జూన్ 19న పురస్కరించుకొనిమంచిర్యాల పట్టణంలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో వైద్యం పొందుతున్న తలసేమియా, సికిల్ సెల్, సికిల్ తాల్ పిల్లలకు జూన్ 16న నిర్వహించు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తలసేమియా సికిల్ సెల్ ట్రాన్స్లేషన్ సెంటర్ ఇంచార్జ్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిమటాలజిస్ట్ వైద్యుడు డాక్టర్ రంజిత్ కుమార్, హైదరాబాద్ సిఎస్ సిటిజన్స్ ఆసుపత్రి వైద్య నిపుణులచే వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు మే 30వ లోపు బ్లడ్ బ్యాంక్ మొబైల్ నెంబర్ 7036222259 కు ఫోన్ చేసి, తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు.

# ధరల నియంత్రణలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరుగుతున్న ధరలు సామాన్యులకు గుది బండగా మారాయని, ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది డాక్టర్ రాజలింగు మోతె ఆరోపించారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి హరిచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే పెరుగుతున్న ఎండలకు తోడు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు రోజు రోజుకు పెరగటంతో సామాన్య మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుందన్నారు. ధరలను నియంత్రించడం కోసం జిల్లాల వారీగా ధరల పర్యవేక్షణ కమిటీలు ఉన్నా, అధికారులు పట్టించుకోవడం లేదని, పన్నుల పేరుతో ప్రజలపై భారం వేస్తున్న ప్రభుత్వాలు, నిత్యావసర ధరల నియంత్రణకు ప్రయత్నించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెరుగుతున్న ధరలను అరికట్టడానికి పాలక ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు వాసాల శంకర్, నల్లమలపు రాము, రూపేష్ లు పాల్గొన్నారు.




# కన్నుల పండుగగా బీరప్ప కామరాతి ల కళ్యాణం





మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని గొల్లవాడలో గల బీరప్ప ఆలయంలో కుల గురువు భీరయ్య, కామరాతి ల కళ్యాణాన్ని ఆదివారం గొల్ల, కురుమ కులస్తులు, వారి కులాచారం ప్రకారం భీర్న పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండుగగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామునే దాదాపు 110 కి పైగా లగ్నం బోనాలను గొల్ల, కురుమ మహిళలందరూ ఒకే రంగు గల చీరలను ధరించి, బోనాలో బయలుదేరగా, ఒళ్లంతా పసుపు, గంధం పూసుకుని గజ్జలు కట్టుకున్న బీర్న కళాకారులు డోలు, తాళం కొట్టుకుంటూ, శివసత్తుల పునకాల నడుమ బోనాలను గుడి వద్దకు భారీ ర్యాలీగా తీసుకువచ్చి, గుడిలో బోనాలను ప్రతిష్టించారు. అనంతరం భీర్న పూజారులు పసుపు,కుంకుమ, పచ్చతో పెద్దగా పట్నం వేసి, గుడిలో గల లింగాలను పట్నంపై ప్రతిష్టించి, అనాదిగా వస్తున్న కులాచార సాంప్రదాయం ప్రకారం కుల గురువు అయ్యల భీరయ్య కామరాతి ల కళ్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుల పెద్దమనిషి, కమిటీ సభ్యులు వేసిన చలవ పందిరిలో కింద భక్తులందరూ, కూర్చుని కన్నుల పండుగగా కళ్యాణాన్ని వీక్షించారు. దాదాపు ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ కళ్యాణాన్ని చూడడానికి గొల్ల,కురుమ కుటుంబాలకు వచ్చిన బంధువులే కాకుండా గ్రామంలోని ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం ఎంతో ఆసక్తితో తరలి వచ్చి, కళ్యాణ వేడుకలను తిలకించారు. బీర్న కళాకారులు భీరన్న ఒగ్గు కథ చెబుతూ వచ్చిన భక్తులను ఆకట్టుకున్నారు. కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ దాతలు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కుల పెద్ద, కమిటీ సభ్యులు, కార్యక్రమం నిర్వహించడానికి వచ్చిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా శిర్షా గ్రామం నుండి వచ్చిన బీర్న పూజారులు అందరూ కలిసి కులాచారం ప్రకారం జరగవలసిన తంతులన్నింటిని నిర్వహించి, కులస్తులతో పాటు భక్తుల మెప్పు పొందారు. బుధవారం పెద్ద ఎత్తున గొల్ల, కురుమ మహిళలు పోసే బోనాలు, భీర్న కాళాకారులు ఒగ్గుకథతో పాటు అయ్యల్ల భీరయ్య కామరాతి వేషధారణలతో నాగవెళ్ళి కార్యక్రమం మరింతగా అలరించే విధంగా పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



## బెల్లి లలితక్క ఆశయాలను కొనసాగిస్తాం డాక్టర్ భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ పాటనే జీవితంలో మలుచుకొని చివరి శ్వాస వరకు, స్వ రాష్ట్రం కోసం తెలంగాణ అస్తిత్వం కోసం, ఉద్యమించిన వీర వనిత, నిరుపేద కుటుంబంలో పుట్టి పొట్టకూటికోసం పత్తి మిల్లులో పనిచేసి, అక్కడ కార్మికుల హక్కుల కోసం సిఐటియులో చేరి కార్మిక హక్కులను సాధించింది, ఫ్లోరైడ్ తో బాధపడుతున్న ప్రజలను తన పాట ద్వారా చైతన్యపరిచి, 1996లో ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు చేశారు ఈ నేపథ్యంలో 1997 మార్చి 8న బోనగిరిలో జరిగిన దగబడ్డ తెలంగాణ సభలో పెల్లి లలితక్క కీలక పాత్ర పోషించింది ఆ తర్వాత సూర్యాపేట జిల్లాలో తెలంగాణ మహాసభలో తన పాట ద్వారా జనాలను చైతన్యపరిచింది, తన ఎదుగుదలను ఓర్వలేక కొంతమంది దుండగులు ఆమెను హతమార్చడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం బెల్లి లలితక్క కుమారుడిని ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, ట్యాంక్ బండ్ పై విగ్రహం ఏర్పాటు చేయాలి, అమరవీరుల కుటుంబాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనీ కొనియాడారు, ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్,బాలు యాదవ్,రాజు, ఐలేష్, నరసింహ యాదవ్, కనకరాజు రాజు,ప్రవీణ్ బాలరాజు, జీవన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలులో జరుగుతున్న దోపిడిని అరికట్టాలి

### -మే 27న చలో కలెక్టరేట్

### -సిపిఐ జిల్లా కార్యదర్శి సంకె రవి



మందమర్రి మే 26: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వ్యాపారులు, లారీ ట్రాన్స్ పోర్ట్, మిల్లర్లు, రైతులకు చేస్తున్న దోపిడిని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. జిల్లాలోని కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, వడ్లు కొనుగోలులో జరుగుతున్న దోపిడికి వ్యతిరేకంగా మే 27న చలో కలెక్టరేట్ కు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చి, 20, 30 రోజులు గడిచిపోతున్న , వడ్లని కల్లల్లో, కొనుగోలు కేంద్రాల్లో నిలువ పడి ఉన్నాయని, కొన్ని ప్రాంతాల్లో కాంట వేసి, బస్తాలు నిండి ఉన్న లారీలు రావడం లేదన్నారు. బస్తాకు 3 నుంచి 5 కిలోల కట్టింగ్ అంగీకరించాలని రైతులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. పంట పండించిన రైతులు తమ పంట అమ్ముకోవడం కోసం పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోడెంకి చందు, దూలం శ్రీనివాస్, కోటపల్లి మండల కార్యదర్శి కావిరి రవి, టిఏజిఎస్ జిల్లా అధ్యక్షుడు బాగాల రాజన్న, నాయకులు రెడ్డి బక్కన్న, లచ్చన్న, సిపిఎం నాయకులు ఉమారాణి, కరంభీ, లక్ష్మి, బొంద్యాలు, కుమార్, సమ్మక్క, భూదక్క, రాజేశ్వరి, మల్లేశ్వరి, రామయ్య, సమ్మయ్య లు పాల్గొన్నారు.




## జాతీయసేవ రత్న అవార్డు 2024 ఎంపికైన ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్

డిండి (గుండ్లపల్లి) మే 26 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి (డిండి )మండలంలోని కొత్తతండా గ్రామపంచాయతీకి చెందిన కొర్ర. కిషన్ నాయక్ గత 10 సంవత్సరాలగా వివిధ రంగాల్లో సమాచార హక్కు చట్టం 2005 మీద ప్రజలలో అవగాహనా కలిపిస్తూనందుకు గాను బహుజన సాహితి అకాడమీ వారు ఇతని సేవలను గుర్తించి సేవరత్న జాతీయ అవార్డు 2024 గాను ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్ లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూనేలో నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా సేవ రత్న నేషనల్ అవార్డును అందజేయనున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరైవుతారని తెలిపారు. ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బహుజన అకాడమీ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో అవగాహనా కలిపిస్తూ, పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర. కిషన్ నాయక్ తెలిపారు.



## కొండల్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించినమాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ మే 26 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం జిల్లెపల్లి గ్రామానికి చెందిన సంకెనపల్లి కొండల్ రెడ్డి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం జిల్లపల్లి గ్రామంలో కొండల్ రెడ్డి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొండల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కొండల్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట పిఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి,మునికుంట్ల వెంకట్ రెడ్డి, కొండల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తిలో కరెంట్ లేక అంధకారంలో కాలనీలు

కల్వకుర్తి, వార్త మిర్రర్ కల్వకుర్తి పట్టణంలో కరెంటు లేకపోవడంతో చిమ్మ చీకట్లు అల్ముకుంటున్నాయి. విద్యుత్ అధికారులు సమయపాలన పాటించకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ ఎప్పుడు పోతుందో ,ఎప్పుడు వస్తుందో తెలియక అయోమయానికి గురవుతున్నారు. కొన్ని చినుకులు పడ్డాయి అంటే చాలు ఇదే అదునుగా కరెంటు పోవడంతో చంటి పిల్లలు, వృద్దులు, విద్యార్థులు బాధలు వర్ణనాతీతం. కల్వకుర్తిలోని విద్యానగర్, సుభాష్ నగర్ ,ఇంద్రనగర్ ,గాంధీ నగర్ ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో కరెంటు పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కరెంటు లైన్లకు ఆనుకొని చెట్లు కొమ్మలు ఉండడంతో గాలివానకు వైర్ లకు తగిలి షార్ట్ సర్క్యూట్ వల్ల కరెంటు సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని పలువురు అంటున్నారు. విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించి చెట్లను తొలగించినట్లయితే, ఈ సమస్య మరోసారి ఉత్పన్నం కాదని చెప్పవచ్చు. అయితే విద్యుత్ సిబ్బంది ,అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఈ సమస్య రోజురోజు కు ఉత్పన్నమవుతుందని చెప్పవచ్చు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే వైర్ కింద ఉన్న చెట్లను తొలగించి, అలాగే పాత వైర్ల స్థానంలో కొత్త వైర్ లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా లో అంతరాయం తలెత్తకుండ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు, కాలని వాసులు కోరుతున్నారు.

## వైజాగ్ కాలనీ బ్యాక్ వాటర్ లో గుర్తు తెలియని మృతదేహం



నేరేడు గోమ్ము మే 26 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం నేరేడు గోమ్ము మండలం వైజాగ్ కాలనీ లో నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ లో ఆదివారం నాడు గుర్తుతెలియని మృతదేహం సాగర్ బ్యాక్ వాటర్ లో లభ్యం కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుని వయస్సు సుమారు 25 సంవత్సరాలు తెలిస్తే నేరేడు గోమ్ము పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఎస్సై సతీష్ తెలిపారు.



## 1లక్ష20వేల రూపాయల ఎల్ ఓ సీ అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 26:పట్టణ టి ఆర్ నగర్ కి చెందిన వివెంకటేష్ కూతురు వి.దుర్గ గుండె సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా వార్డ్ నాయకులు ఆరోగ్య పరిస్థితి ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 1లక్ష 20వేల రూపాయల ఎల్ఓసీ ని దుర్గ కుటుంబ సభ్యులకు ఈరోజు అందజేసిన జగిత్యాల శాసన సభ్యులు సంజయ్ కుమార్ ఎల్ ఓ సీ రావడానికి కృషి చేసిన ఎమ్మేల్యే కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ ఎంఎం సీఛైర్మెన్ దామోదర్ రావు కౌన్సిలర్ కుసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు




## గురునానక్ విద్యాసంస్థలో ఘనంగా యువ్ నిక్స్ 2024 కల్చరల్ ఫెస్ట్

వార్తమిర్రర్ ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 26ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యాసంస్థలో ఈరోజు యువ్ నిక్స్ 2%ఎ%24 అనే పేరుపై కల్చరల్ ఫెస్ట్ ని విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య శనివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతో ఆకట్టుకునేవిధంగా ఉన్నాయని పలువురు ప్రశంసించారు. ఈ ఫెస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం విద్యార్థులు వారి నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి వేదికను అందించడం అని ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని అన్నారు. విద్య సంస్థల వైస్ ఛైర్మన్ తన సందేశం లో కల్చరల్ ఫెస్ట్ యొక్క సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, విద్యార్థులు సంతోషంగా పాల్గొని వారిలో ఉన్న ప్రతిభాపాటవాలను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్కిట్‌లు, స్టాండింగ్ కామెడీలు, బీట్-బాక్సింగ్ మరియు కళాశాలలోని వివిధ డ్యాన్స్ క్లబ్‌లచే నృత్య ప్రదర్శనలు, మిస్టర్ అండ్ మిస్ దేశీ షోను నిర్వహించారు. రంగోలి, మెహందీ, నెయిల్ ఆర్ట్, స్పాట్ వంటి వివిధ ఈవెంట్‌లలో పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు యాజమాన్యం తరపున విభాగాధిపతులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే వెంకట రావు, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి పార్థసారథి, ఈవెంట్ కో ఆర్డినేటర్లు డాక్టర్ నారాయణ మరియు డాక్టర్ హరీష్ కుంద్రా , ఇతర విభాగాధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా గాలివాన బీభత్సం గువ్వల గుట్టలో ఇంటిపై ఉన్న లేచిపోయిన రేకులు



దేవరకొండ నియోజకవర్గం మే 26 వార్త మిర్రర్::దేవరకొండ నియోజకవర్గం లో ఆదివారం నాడు గాలివాన బీభత్సం సృష్టించింది. కొన్ని ప్రాంతాల్లో జనం తల్లడిల్లిపోయారు. ఈదు రుగా లులతో కూడిన వర్షం తీవ్రనష్టాన్ని మిగిల్చింది. కొన్ని చోట్ల ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. విద్యుత స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. మూడు విద్యుత స్తంభాలు, చెట్లు కూలిపోయాయి. నేరేడు గోమ్ము మండలం గువ్వలగుట్ట గ్రామంలో రామావత్ కస్ను, చిన్న డాక్య ఇంటికి పైకప్పుల రేకులు కొన్ని లేచిపోగా మరికొన్ని పూర్తిగా ధ్వంసం అయి పోయాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సుమా రుగా రెండు లక్షల ఆస్తి నష్టం జరగ ఉండొచ్చని బాధితులు తెలిపారు.పీఏపల్లి మం డలంలో పిడుగుపాటుకు చింతకుంట్ల గ్రామంలో రెండు మేకలు మృతి చెందగా గుమ్మడవెల్లి గ్రామంలో గడ్డివాము దగ్ధమైంది. గణపురం గ్రామంలో ఈదురుగాల్లకు తోటలో చాలా మెరకు చెట్లు నేల కోరిగాయి.దేవరకొండ పట్టణంలో ఢిల్లీ ప్రధాన రహదారిపై గుంతలలో నేచర్ నీరు చేరుకోగా ప్రముఖ కాలనీలలో వర్షం నీరు ప్రధాన రహదారిపై చేరుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

# జాతీయ వైద్యరత్న అవార్డు కూ ఎంపికైన డాక్టర్ శంకర నాయక్

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలుసేవ కార్యక్రమాలు




దేవరకొండ మే 26 వార్త మిర్రర్ :: పేదింటి గిరిజన బిడ్డలు కష్టపడి చదివి వైద్య విద్యను పూర్తిచేశారు. విద్యాభ్యాసం అనంతరం సంపాదనను వెతుక్కుంటూ కార్పొరేట్ వైద్య ప్రపంచం వైపు వెళ్లలేదు. తమ భావాలు మర్చి పోకుండా గ్రామీణ బాట పట్టారు.విజయ, శంకర్ నాయక్ దంపతులు. నల్గొండ జిల్లా పెద్దవూర మండలం కుంకు డుచెట్టుతండాకు వ్యవసాయ కుటుంబం రమావత్ భిక్షనాయక్, కమిలీ కుమారుడు శంకర్ నాయక్. పేదకుటుంబం కావడం తో చిన్నప్పటి నుంచి చదువంతా ప్రభుత్వ విద్యా సంస్థలల్లోనే కొనసాగింది. తండ్రి కాయ కష్టం చేస్తూ తన కుమారున్ని కష్టపడి మెడిసిన్ పూర్తి చేయించారు.ప్రభుత్వ వైద్యాధికారులుగా నియమితులై సేవలందిస్తూనే నిరుపేదలకు అందు బాటులో ఉండేవిధంగా అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేలా దేవర కొండ, హాలియాలో లక్ష్మీవిజయ హాస్పిటల్ స్థాపించారు.శంకర్ నాయక్ మెడికల్ ఆఫీసర్ ఇన్ ఎంసీహెచ్ టీం దేవరకొండలో, అతని సతీమణి విజయ చందంపేట మెడికల్ ఆఫీసర్ గా సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలోనూ విశ్రాంతి లేకుండా పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మారు మూల ప్రాంతాల్లో నివసించే పేదలు, గిరిజనులకు వైద్యం అందించాలనే తపనతో దవాఖానలు ఏర్పాటు చేశారు.24 గంటల పాటు వైద్యసే వలు అందింస్తున్నారు.అతని వైద్య సేవలు గుర్తించిన బహుజన సాహితీ అకాడమీ.

## జాతీయ వైద్యరత్న అవార్డుకు ఎంపిక

డాక్టర్ శంకర నాయక్ అందిస్తున్న వైద్య సేవలు, పేదలకు సేవ చేస్తూ తనకున్న దాంట్లో ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఈ సేవలను గుర్తించిన బహుజన సాహితి అకాడమీ వారు




జాతీయ వైద్య రత్న అవార్డు 2024 గాను ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ ఛైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు అహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే నాలుగవ సమావేశం జాతీయ వైద్యరత్న అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. ఈ అవార్డు సెలెక్ట్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని డాక్టర్ శంకర తెలిపారు.

## జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా పార్య ప్రణాళిక బోధన విధానాలు రావాలి.... విద్యా భారతి ఉత్సశిక్ష సంస్థాన్ జాతీయ సంఘటన మంత్రి రఘునందన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 26..... వలసవాద బానిస మనస్తత్వం నుంచి భారత జాతిని వ్యక్తం చేసి భారత కేంద్రీకృత విద్యా విధానాన్ని అమలు చేయాలని విద్యా భారతి ఉత్సశిక్ష సంస్థాన్ జాతీయ సంఘటన మంత్రి రఘునందన్ తెలిపారు. ఆదివారం ఓయూ లోని ఆంధ్ర మహిళా సభ కళాశాలలో లాంగ్వేజెస్ ఆఫ్ పెడగాజికల్ వయోలెన్స్ పేరుతో నిర్వహించి నసెమినార్ కు ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో జాతీయ విద్యా విధానం 2020 నకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక బోధన విధానాలు వివిధ రకాల ప్రక్రియలు రావలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. జాతీయ విద్యా విధానంలో ఉన్న భారతీయ మూలల ఆధారంగా విద్య, భారతీయ జ్ఞాన పరంపర అనే అంశాల్ని సంపూర్ణంగా అర్థం చేసుకుంటే తప్ప ఉన్నత విద్యాసంస్థల్లో భారత్ కేంద్రిక విద్య సాద్యం కాదని ఈ దిశగా విద్యావేత్తలందరూ కృషిచేసి భారత జ్ఞాన పరంపరని సృష్టించి తద్వారా భారతదేశాన్ని వికసిత భారత వైపు నడిపించాలని ఆయన విద్యావేత్తలను కోరారు. ఈ సందర్భంగా నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ జనరల్ బాడీ మెంబర్, ఇఫ్లూ ప్రొఫెసర్ వి.సుధాకర్ లాంగ్వేజెస్ ఆఫ్ పెడగాజికల్ వయోలెన్స్ అనే అంశంపై సమావేశానికి హాజరైన విద్యావేత్తలను ఉద్దేశించి కీలక ఉపన్యాసం చేశారు. జెనీవాలో జరిగిన సమావేశంలో బ్రిటిష్ వారు భారత దేశంలో ఉన్న విద్యా వ్యవస్థని ఏ విధంగా నాశనం చేశారు గాంధీ వివరించారని తెలిపారు. భారతీయ వృత్తుల్లో ఉన్న జ్ఞానం భారతీయ భాషల విస్తృతి, భారతీయ శిల్పకళ, దేవాలయ భవన నిర్మాణ నైపుణ్యాలు మన పాఠ్య ప్రణాళికల నుండి కనుమరుగు అయిపోయి.ఆయుర్వేదం కేవలం ప్రత్యామ్నాయ జ్ఞానంగా యూరోపియన్ జ్ఞానం మార్చడం ద్వారా అన్ని ప్రత్యామ్నాయ వ్యవస్థల్ని ఏ విధంగా యూరోపియన్ నమూనాలు విధ్వంసం చేసాయో మనం అర్థం చేసుకోవచ్చున్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో పాఠ్యప్రణాళిక బోధనాభ శాస్త్రము విద్యార్థులను మదింపు చేసే పరీక్షా విధానాలు అన్ని కూడా విద్యార్థుల పైన ఒక రకమైన విద్యా విధ్వంసానికి పాల్పడుతూ సమగ్ర వికాసానికి బదులు స్వార్థపరుడైన వ్యక్తిగా మార్చే సంస్థలుగా మిగిలిపోయాయని తెలిపారు.తరగతి గదిలోనే కాకుండా కేవలం ఉపాధ్యాయునితో మాత్రమే కాకుండా విద్యార్థి బయట సమాజంతోనూ విద్యార్థి ఉపాధ్యాయ పరస్పరుల సంభాషణలతోనూ, మార్కెట్ మరియు సినిమా, సాహిత్యం వంటి అంశాలతో ప్రత్యరీ జరిపినప్పుడు అనేక అంశాలను నేర్చుకోవడం జరుగుతుంది అంటే పెడగాజి అనేది కేవలం తరగతి గదికి మాత్రమే పరిమితం కాకుండా అది బయట ప్రపంచంతో కూడా అనుసంధానమైందని దాని ద్వారానే విద్యార్థి అనేక విషయాలను నేర్చుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న విద్యా విధానం వల్ల ఆందోళన అభ్యసనం కేవలం మార్కులు గ్రేడుల కొరకు మాత్రమే జరుగుతుంది కానీ మానవీయ విలువలని పెంచి పోషించే పెడగాజి లేదు. పెడగాజీ ఫర్ రెస్పాన్సిబిలిటీ అంటే బాధ్యతతో కూడిన అభ్యసనం అందించే పద్ధతిని విద్యా విధానం అందించాలి. ఇతరులతో కలిసి నేర్చుకునే కోలాబరేటు



పెడగాజిని విద్యార్థులు ఉపాధ్యాయులు అనుసరించాలని అప్పుడు మాత్రమే అభ్యసనం అర్థవంతంగా అవుతుందని ప్రొఫెసర్ వి సుధాకర్ అన్నారు. మానవియమైన బోధన మాధ్యమాల ద్వారా భారతీయ విలువల ఆధారంగా, సంస్కృతి ఆధారంగా , ఉత్పత్తి కులాల జ్ఞానం ఆధారంగా విద్యారంగాన్ని పునర్నిర్మానం చేసే బాధ్యత విద్యావేత్తలపైన ఉందని ప్రొఫెసర వి సుధాకర్ గుర్తు చేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విద్యా భారతి ఉత్సశిక్ష సంస్థాన్ జాతీయ ఉపాధ్యక్షుడు మురళి మనోహర్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. తెలంగాణ ప్రాంత అధ్యక్షుడిగా సెంట్రల్ యూనివర్సిటీ విద్యా విభాగం ప్రొఫెసర్ మధుసూదన్ జోషి, ప్రధాన కార్యదర్శిగా ప్రొఫెసర్ కృష్ణంరాజు రసాయన శాస్త్ర విభాగము ఉస్మానియా యూనివర్సిటీ బాధ్యతలు స్వీకరించారు. ఇదే సందర్భంగా ఈ సంస్థ యొక్క అకాడమిక్ కౌన్సిల్ ని పలువురు విద్యావేత్తలు , మాజీ బీసీలు, ఐఏఎస్ లతో కలిపి ప్రకటించడం జరిగింది. దీనికి కన్వీనర్ గా డాక్టర్ జై లలిత విద్యా విభాగం ప్రొఫెసర్ ఉస్మానియా యూనివర్సిటీ వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థలకు సంబంధించిన 100 మందికి పైగా విద్యావేత్తలు విద్యాసంస్థల అధినేతలు శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్న ప్రముఖులు హాజరయ్యారు. పాలమూరు మాజీ విసి ప్రొఫెసర్ రాథోడ్, ఉస్మానియా మాజీ విసి ప్రొఫెసర్ తిరుపతిరావు, ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ ఎన్ ఉపేందర్ రెడ్డి ఎన్ఐఎన్, శాస్త్రవేత్త భాను ప్రకాష్ రెడ్డి, ఎన్ సి టి సభ్యులు సి పి రెడ్డి మరియు డాక్టర్ పి శంకర్, డాక్టర్ రామకృష్ణ డాక్టర్ అరుణ్ డాక్టర్ సౌమ్య డాక్టర్ రాజశ్రీ మోరే కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన డాక్టర్ సురేష్ అనుగంటి డాక్టర్ గోవింద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ ప్రవేటు బి.ఎడ్ కళాశాలల అధినేతలు అచ్యుత్ రెడ్డి, డాక్టర్ పేద ప్రకాష్ , అమీర్ తో పాటు సోహం స్వచ్ఛంద సంస్థ నుండి శివప్రసాద్ గారు పాల్గొనడం జరిగింది.



## రాయికల్ మండలం లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 26రాయికల్ మండలం కుమ్మరి పల్లి మరియు ఇటిక్యాల గ్రామంలో అంబేద్కర్ సంఘ%శీ% ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి అంగరంగ వైభోగంగా మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



## లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ జాతీయ అవార్డు 2024 అందుకున్న అంకం చంద్రమౌళి

దేవరకొండ మే 26 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలోని అయ్యప్ప నగర్ చెందిన అంకం చంద్రమౌళి గతం 30 సంవత్సరాలగా వివిధ రంగాల్లో సేవలు చేసినందుకు గాను బహుజన సాహితి అకాడమీ వారు ఇతని సేవలను గుర్తించి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ జాతీయ అవార్డు 2024 గాను ఎంపిక చేశారు. బహుజన సాహితి అకాడమీ అవార్డు సెలక్షన్ కమిటీ ఛైర్మన్ మరియు బిఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు అహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. ఈ అవార్డు సెలెక్ట్ జిల్లా కమిటీ ఛైర్మన్ చేసినటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని అంకం చంద్రమౌళి తెలిపారు.

## క్వారీ చెరువులో మునిగి వ్యక్తి దుర్మరణం



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 26 రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం వెనుక క్వారీ చెరువులో వ్యక్తి నీట మునిగి మృతి చెందిన సంఘటన ఆదిభట్ల పరిధిలో చోటుచేసుకుంది. సయ్యద్ ఆరీఫ్ తండ్రి సయ్యద్ మన్నన్, వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి కూలీ మంగళ్‌పల్లి మసీదు వెనుక నివాసం. తన స్నేహితులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట గంట సమయంలో చెరువు వెనుక కలెక్టరు కార్యాలయానికి వచ్చారు. ఈత కొట్టేందుకు తన స్నేహితులతో కలిసి చెరువులో దిగగా, ఊపిరి ఆడక ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించడం జరిగిందని ప్రాథమిక నిర్ధారణకు వచ్చామని, కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించినట్లు సి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా హెచ్పిసిఎల్ (వి ర్ ) అధ్వరంలో

విశాఖపట్నం వార్త మిర్రర్ పర్యావరణ పరిరక్షణ మరియు సమాజ నిశ్చితార్థాన్ని ప్రోత్సహించడానికి చురుకైన చర్యలు చేపట్టింది.పర్యావరణ సుస్థిరత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి ఉద్యోగులు, జి ఏ టీ లు మరియు ఇతర భాగస్వాములు సమావేశమైన శక్తివంతమైన వాకథాన్‌తో ఈ రోజు ప్రారంభమైంది. ఔత్సాహిక మద్దతుదారులు, తెలుపు మరియు ఆకుపచ్చ వస్త్రాలు ధరించి, పర్యావరణ అనుకూల బ్యానర్లను పట్టుకొని, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని వ్యాప్తి చేస్తూ మల్కాపురం రహదారి గుండా కవాతు చేశారు.వాకథాన్ తర్వాత, వాలంటీర్లు యారాడ బీచ్‌లో బీచ్ క్లీనింగ్ డ్రైవ్ కోసంసమావేశమయ్యారు, మన తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలను సంరక్షించడంలో తమ నిబద్ధతను ప్రదర్శించారు. చేతి తొడుగులు మరియు చెత్త సంచులతో ఆయుధాలు ధరించి, స్వచ్ఛంద సేవకులు సముద్రపు జీవులను రక్షించడానికి మరియు మన బీచ్‌ల అందాన్ని రక్షించడానికి ప్లాస్టిక్ శిధిలాలు మరియు ఇతర కాలుష్య కారకాలను తొలగిస్తూ తీరప్రాంతాన్ని శ్రద్ధగా దువ్వారు.వేగాన్ని కొనసాగిస్తూ, హెచ్పిసిఎల్ రిఫైనరీ యారాడ గ్రామంలో కమ్యూనిటీ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించింది, చర్చలు మరియు ఇంటరాక్‌లలో స్థానిక నివాసితులను నిమగ్నం చేసింది.



## ఉమ్మడి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 26 క్రి శే చిక్కులఎల్లయ్య- బుచ్చమ్మ,గోలి బిక్షపతి-అండాలు,రాచకొండ నరసింహ -మల్లమ్మ బొడ్డు సత్తయ్య- పూలమ్మ,పగిల లింగయ్య-సత్తమ్మ,గడ్డం మల్లేష్ -సుగుణమ్మ,ఉప్పునూతల నరసింహ- జయమ్మ, ఉమ్మడి కుటుంబం అందరూ కలిసి గెట్ టుగెదర్ పార్టీ ఘనంగా నిర్వహించడం జరిగింది. కుటుంబ సభ్యులందరు కలిసి మెలిసి ఆటపాటలతో సంతోషంగా గడపడం జరిగింది. తథానంతరం మాట్లాడుతూ ఆస్తిపాస్తులు ఎంత ఉన్న ఎంత సంపాదించడం అన్నది గొప్ప కాదు ఉమ్మడి కుటుంబం కలిసిమెలిసి ఉండడమే గొప్ప విషయం అని అన్నారు.ఎంత సుఖసంతోషాలతో జీవిస్తున్నాం అనేది ముఖ్యం అన్నారు, ఇలా సంవత్సరానికి ఒకసారి కలిసి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకోవడం చాలా గొప్ప విషయం సాధక బాధకాలను తోటి వారితో పంచుకుంటే కొంతమంది శాంతిగా ఉంటుందని తెలియజేశారు.పాఠశాలలో కళాశాలలో అయితే ఏ విధంగా 5%ఆ%10 సంవత్సరాలకు ఒక్కసారి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుంటారో అట్లే ఉమ్మడి కుటుంబ సభ్యులు కలిసి ఒక ఆత్మీయ సమ్మేళనంగా కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇక పైనుండి అందరం సంతోషంలో పాలుపంచుకున్న పంచుకోకపోయినా బాధలో ఉన్న కుటుంబ సభ్యుని బాధ మాత్రం అందరం పాలుపంచుకుంటామని కుటుంబ సభ్యులందరూ మనస్ఫూర్తిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో అల్లుళ్లు, కూతుర్లు, మనవాళ్లు,మనవరాళ్ళు, తదితరులు పాల్గొన్నారు..



## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 26చౌటుప్పల్ మండలంలోని పంతంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని ధర్మోజీ గూడెం గ్రామ శివారు జయశ్రీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లి (25 సంవత్సరం)ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 25 ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఎంజాయ్ చేశారు. విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు సత్తయ్య, అంజయ్య,ధై వాదీనం, సంజీవరెడ్డి, పాపయ్య, సత్యనారాయణ ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీ కరించారు .అనంతరం తోటి విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని వారి వారి కష్ట సుఖాలు తెలుపుకుని మోమోంటో లు అందజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాగ చంద్రశేఖర రెడ్డి,వెంకట్ రెడ్డి,మల్లేష్, వేణు కుమార్, సుధాకర్ లింగస్వామి, ముత్యాలు, జెనంద, మహేందర్, సురేష్, గోవర్ధన్, మహేశ్వర్, హిమబిందు, మహేశ్వరి శ్రావణి ,జ్యోతి ,మంజుల శోభరాణి ,సంధ్యారాణి, పారిజాత ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్ లో బొడ్రాయి ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే

వార్త మిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 26రంగారెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం -గున్ గల్ గ్రామం లో పెద్దమ్మ తల్లి గంగాదేవి కల్యాణ మహోత్సవ, ప్రథమ వార్షికోత్సవం, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఖానాపూర్ గ్రామం లో బొడ్రాయి ప్రతిష్ట ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి. అనంతరం మంచాల మండలం ఆగపల్లి గ్రామంలో నూతన పెట్రోల్ బంకును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారీగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరయ్యారు.



## పట్టభద్రుల ఎన్నిక నిర్వహణకు పోలింగ్ సామాగ్రితో బయలుదేరిన పోలింగ్ అధికారులు, సిబ్బంది

మిర్యాలగూడ, మే 26:-( వార్త మిర్రర్) నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు ఎన్నికల సామాగ్రితో ఆదివారం0 సాయంత్రం చేరుకున్నారు. మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో సుమారు 28ప్ పోలింగ్ స్టేషన్ లలో సుమారు 24,000 మంది పట్టభద్రుల ఓటర్లున్నారు. ఆయా కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది నల్లగొండ ఎన్నికల సామాగ్రి తీసుకుని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మిర్యాలగూడ పట్టణం, మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాలకు సెక్టార్ ఆఫీసర్లయిన మిర్యాలగూడ, వేములపల్లి తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మలు భద్రత నడుమ పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని చేర్చారు. వారికి ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ కల్పన, ఆర్ఐలు టి. రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాంలు ఏర్పాట్లు చేశారు. వారి వెంట బిఎల్ఓలు బి.పార్వతి, నాగమణి, అరుణలున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

### ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదే శ్రీనివాస్



వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి మే 26: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో ఆదివారం రోజున ఉమ్మడి మేడిపల్లి మండల క్రికెట్ టోర్నమెంటును ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆదే శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నాడు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, క్రీడ పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడ స్ఫూర్తిని చాటాల అని అన్నాడు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపాడు. ఈ సందర్భంగా క్రీడాకారులకు దుస్తుల పంపిణీ చేశారు.

### వివిధ కుటుంబాలను పరామర్శించిన ఆది శీను.

ఇటీవల మృతి చెందిన మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామానికి చెందిన శ్రీపతి గంగారం, తొంబరావుపేట గ్రామానికి చెందిన బసవరాజు లక్ష్మి,భీమరం మండలంలోని లింగంపేట గ్రామానికి చెందిన గోపి పెద్ద సాయిరెడ్డి వీరి యొక్క కుటుంబ సభ్యులను అదే శ్రీనివాస్ పరామర్శించి వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగడ సనుభూతి వ్యక్తం చేశాడు.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్.

ఉమ్మడి మేడిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం రోజున గాలి వాన బీభత్సం వల్ల ఇళ్ల పై ఉన్న పైకప్పులు కొట్టుకపోయిన సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి,సింగిరెడ్డి నరేష్ రెడ్డి, యువజన సంఘ మేడిపల్లి మండల అధ్యక్షుడు గంగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డ జలంధర్ రెడ్డి, మండలఅధికార ప్రతినిధి చేవూరు నాగరాజ్,ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు లాజర్, మేడిపల్లి మండల ఉపాధ్యక్షుడు మార్గ నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 1200 రోజు జరుగుతున్న రిలే నిరాహారదీక్ష శిబిరంలో

విశాఖపట్నం వార్త మిర్రర్ స్టీల్ ప్లాంట్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ (సిఐటియు), విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

వీరిని ఉద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లోని బిజెపి విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 100% వ్యూహాత్మక అమ్మకం ప్రకటించిన దగ్గర నుంచి నేటికీ 1200 రోజులు పూర్తయిందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు ఈ దిశగా అడుగులు వేసినప్పటికీ మన ఉద్యమం ద్వారా వాటిని నిలువరించే ప్రయత్నాలో జరిగే ఉద్యమాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన మరొకసారి స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోకి ఏ ప్రభుత్వాలు వచ్చినప్పటికీ దీనిని ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని నిర్ణయాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ నేడు ఎదుర్కొంటున్న సమస్యలకు స్థానిక యాజమాన్యం మరియు కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు ప్రధాన కారణమని వారు తీవ్రంగా విమర్శించారు. స్థానిక యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలపై కాగ్ నివేదికలు తప్పు పట్టిన కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టక పోవడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. దీని ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరాకు గల ఒప్పందాలను తుంగలో తొక్కి ఏకపక్ష నిర్ణయాల ద్వారా నష్టాలోకి దీన్ని నేడుతున్నారని వారు అన్నారు. కనుక దీనికి వ్యతిరేకంగా జరుగుతున్న




పోరాటాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. నేటి దీక్షా శిబిరంలో స్టీల్ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, శ్రీనివాస్, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ఎన్ రామారావు, కెఎస్ఎన్, నీరుకొండ రామచంద్రరావు, యు రామస్వామి, వైటి దాస్, విళ్ళ రామ్మోహన్ కుమార్, బొడ్డు పైడిరాజు, శ్రీనివాసులు నాయుడు, నమ్మి సింహాద్రి, గుమ్మడి నరేంద్ర, శ్రీనివాస్, పుల్లారావు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు విశ్రాంతి ఉద్యోగులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## జిలుగు,జనము అందుబాటులో కలవు

### వల్లంపల్లి ఫాక్స్ పరిధిలో

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి మే 26 : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం లోని వల్లంపల్లి ఫ్యాక్స్ పరిధిలో పచ్చి రొట్ట విత్తనాలు అయినా జనము, జిలుగు 60 శాతం ప్రభుత్వం రాయితీపై వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అయినా మేడిపల్లి, భీమారం, అగ్రోస్ కేంద్రాలైన ఏ ఆర్ ఎస్ కే పసునూరు, ఏ ఆర్ ఎస్ కే మెడిపల్లి, ఏ ఆర్ ఎస్ కే కాచారం నందుఅందుబాటులో కలవు. ప్రభుత్వ రాయితీ పోను జిలుగు బస్తా 30 కేజీ బస్తా ధర1116 రూపాయలు, జనము 40 కేజీ బస్తా ధర 14448 రూపాయలు మాత్రమే రైతులు చెల్లించి తీసుకపోగలరు. జనము, జిలుగు కావలసిన రైతులు పట్టా పాసుపుస్తకం, ఫోన్ తీసుకువచ్చి ఆయా సెంటర్లో నుండి జనము, జిలుగు తీసుకోపోగలరని వల్లంపల్లి సొసైటీ అధ్యక్షుడు మేనేని రవీందర్ రావు, సీఈఓ తృత్తి గోపి రైతులను కోరారు.




## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూట్యూబ్ జర్నలిస్టులకు ఐడి కార్డులు పంపిణీ

### - జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ ( జయ్) సభ్యత నమోదు- రాష్ట్ర కార్యాలయం విశాఖలో సమీక్ష సమావేశం

విశాఖపట్నం వార్త మిర్రర్ యూ-ట్యూబర్స్ జర్నలిస్టులకు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ (జయ్) సభ్యత నమోదు, ఐడి కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం విశాఖ జిల్లాలో గల రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన జర్నలిస్టుల సమీక్ష సమావేశం యూట్యూబర్స్, జర్నలిస్టులకు సంఘం లక్ష్యాలు, సంక్షేమం పై మాట్లాడారు. ఈ సందర్భంగా %జ్ఞుఎ% జయ్ సంఘం అధ్యక్షుడు యువి రావ్ ఉప్పినివలస, ప్రధాన కార్యదర్శి సంజయ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. జర్నలిస్టులను ఐక్యం చేస్తూ, జర్నలిస్టుల హక్కులను పరిరక్షించుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేసే లక్ష్యంతో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ అనే పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుని రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మహేష్, కరుకు రమేష్ చంద్ర దామోదర్ గోవిందు, ఎంజిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమిటీ తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా అక్రమ ఇసుక రవాణా

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 26సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామం నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా రాత్రి పగలు అని తేడా లేకుండా నడుస్తున్న గత వారం నుండి బ్ఎవరు పట్టించుకోలేదు.ఆదివారం రోజున గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ ని బెజ్జంకి ఎస్సై కృష్ణా రెడ్డి,తమ సిబ్బందితో కలిసి టాక్టర్ ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మీ ఇన్‌కమ్ ట్యాక్స్ రీఫండ్ కాలేదా..? అసలైన కారణం ఇదే

ఇటీవల కాలంలో ఇలా ఫైల్ చేసిన వారి రీఫండ్ స్టేటస్ చూపించడం లేదు.. అనేక కారణాల వల్ల ఆదాయపు పన్ను రీఫండ్‌లు ఆలస్యం కావచ్చని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికీ మీ రీఫండ్‌ని అందుకోకుంటే ఆలస్యానికి అనేక కారణాలు ఉంటాయని అంటున్నారు. కారణాన్ని గుర్తించడంతో పాటు దానికి తగిన చర్య తీసుకోవడానికి ఈ అవకాశాలను పరిశోధించడం ముఖ్యమని పేర్కొంటున్నారు. ముందుగా ఐటీ డిపార్ట్‌మెంట్ నుంచి ఏదైనా కమ్యూనికేషన్‌ను ట్రాక్ చేయాలని, వారు అదనపు సమాచారం లేదా ధ్రువీకరణను అభ్యర్థిస్తే వెంటనే ప్రతిస్పందించాలని సూచిస్తున్నారు.భారతదేశంలో ఆదాయానికి అనుగుణంగా ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అయితే మన ఖర్చులకు అనుగుణంగా ఆదాయపు పన్ను రిటర్న్ వస్తూ ఉంటుంది. చాలా మంది వాపసు ఆశించి మీ పన్ను రిటర్న్‌ను ఫైల్ చేస్తూ ఉంటారు. ఇటీవల కాలంలో ఇలా ఫైల్ చేసిన వారి రీఫండ్ స్టేటస్ చూపించడం లేదు.. అనేక కారణాల వల్ల ఆదాయపు పన్ను రీఫండ్‌లు ఆలస్యం కావచ్చని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికీ మీ రీఫండ్‌ని అందుకోకుంటే ఆలస్యానికి అనేక కారణాలు ఉంటాయని అంటున్నారు. కారణాన్ని గుర్తించడంతో పాటు దానికి తగిన




చర్య తీసుకోవడానికి ఈ అవకాశాలను పరిశోధించడం ముఖ్యమని పేర్కొంటున్నారు.

# నడకతో బీపీ పరార్



మారుతున్న జీవనశైలి, పని ఒత్తిడి, ఆహారపు అలవాట్లు నడివయసు రాకముందే బీపీకి గురయ్యేలా చేస్తున్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా హైబీపీ, లోబీపీతో సతమతమవుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. బీపీ కారణంగా హృద్రోగానికీ చేరువ అవుతున్నారు. అయితే, రక్తపోటు నియంత్రణకు వ్యాయామానికి మించిన మందులేదని వైద్యుల సలహా. అలాగని భారీ కసరత్తులు చేయాల్సిన పనిలేదు. రోజూ 45 నిమిషాలపాటు వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ లాంటి సాధారణ శారీరక శ్రమతో రక్తపోటు నియంత్రణలో ఉంటుందని చెబుతున్నారు.మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైనప్పుడు రక్తపోటు పట్టుతప్పుతుంది. అలాకావొద్దంటే మానసికంగా ప్రశాంతంగా ఉండటానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకోసం ఉదయం నడక మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో వ్యాహ్యాళికి వెళ్లొస్తే.. బీపీ నార్మల్ అవుతుంది. ఆరోగ్యమూ కుదుటపడుతుంది. స్మోకింగ్, మద్యపానం లాంటి దురభ్యాసాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. జంక్‌ఫుడ్, ప్యాకేజ్ ఫుడ్‌లో ఉప్పు శాతం ఎక్కువ. కాలక్షేపానికి వాటి మీద పడితే.. రక్తపోటు ముదిరి గుండెకు చేటు కలుగుతుంది. అందుకే, జంక్‌ఫుడ్ జంక్షన్‌లో తచ్చాడకుండా.. ఇంటివంటపై మనసు పారేసుకుంటే బీపీ అదుపులో ఉంటుంది. ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది.





# కొరియన్.. మెరిసెన్..

**ఇవే ఇప్పుడు ఇండియాలో ట్రెండింగ్!!**

కొరియన్ ఇప్పుడు ఇండియాలో ట్రెండింగ్. బ్యూటీ, హెల్త్ టిప్స్, డ్రెస్సింగ్ స్టయిల్ అన్నిటా అక్కడి పద్ధతుల్ని మన వాళ్లు ఆచరిస్తున్నారు. ఇక, నగలు మాత్రం మడికట్టుకుంటాయా. తమ సౌందర్యాన్ని ఎవరైనా సరే ఆస్వాదించవచ్చని అమాంతంగా వచ్చి ఇక్కడ వాలిపోతున్నాయి. అందుకే నగల మోడళ్లలోనూ కొరియనే ఫ్యాషన్!మన ఆభరణాల్లో నవరత్నాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లే, కొరియాలో అమెథిస్ట్, వైట్ జేడ్, గ్రీన్ జేడ్, స్మోకీ టోపాజ్‌లాంటివి విలువైన రత్నాలకు విలువిస్తారు. అమెథిస్ట్ కొరియన్లలో అత్యంత ప్రాచుర్యం పొందిన రాయి. ఇది మానసిక, శారీరక ప్రయోజనాలను అందిస్తుందని నమ్ముతారు. తెలుపు, ఆకుపచ్చ జేడ్‌లను ధరించడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. అందమైన నగల్లో స్మోకీ టోపాజ్‌కి ప్రాధాన్యం ఎక్కువ. కొరియన్ జువెలరీ బంగారం, వెండితో తయారైనప్పటికీ వాటిలో రాళ్లు, వజ్రాలు, ముత్యాలు, ఎనామిల్ మెరుపుల మేళవింపు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి సాధారణ నగలకంటే మరింత అందంగా మెరిసిపోతాయి. నోరిగే సంప్రదాయ కొరియన్ జువెలరీలో అధిక ప్రాచుర్యం పొందిన ఆభరణాలు నోరిగే, బిన్యోను. ఈ ఆభరణాలను బంగారం, వెండి లోహాలకు పట్టు దారాలు జోడించి తయారు చేస్తారు. ప్రకృతి, దైనందిన జీవితం ప్రేరణగా వీటిని రూపొందిస్తారు. అందుకే ఈ తరహా నగల్లో పువ్వులు, ఆకులకు ప్రాధాన్యం ఎక్కువ. కొరియన్ ఆభరణాలకు జోడించే పొడవాటి టాజిల్స్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి. వీటిని ధరించడం వల్ల సంపద, శాశ్వత యవ్వనం, అదృష్టం కలుగుతాయని నమ్ముతారు కొరియన్లు. ఇప్పుడు ఈ నగలు మనదగ్గరా టాప్‌లో ఉన్నాయి. ఆన్‌లైన్‌తో పాటు ప్రముఖ జువెలరీ షాపుల్లోనూ కొరియన్ స్టోర్స్ పేరుతో ప్రత్యేకంగా ఈ నగలను విక్రయిస్తున్నారు. మరెందుకు ఆలస్యం.. మీరూ ఓసారి ట్రై చేసి చూడండి!



# హైపర్ యాక్టివ్..

## ఇలాంటి పిల్లలను అలాగే వదిలేస్తే..

ఈ రోజుల్లో పిల్లల పెంపకం తల్లిదండ్రులకు సవాలుగా మారింది. ఈ తరం పిల్లల్లో చాలామంది హైపర్ యాక్టివ్‌గా ఉంటున్నారు. మరికొందరు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంటారు. పదిమందిలో ఉన్నా.. నిశ్శబ్దంగా తమ పనిలో తాము నిమగ్నమవుతుంటారు. ఇలాంటి పిల్లలను అలాగే వదిలేస్తే.. పెద్దయ్యాక వారిలో ఆత్మన్యూనతా భావం పెరిగిపోతుంది. చొచ్చుకుపోయే స్వభావం లేకుండా పోతుంది. అలా జరుగొద్దంటే ఈ టిప్స్ పాటించండి.. పిల్లలు నిరంతరం చదువులు, ఆటల్లో మునిగిపోకుండా ఇంటిపనిలో భాగం చేయాలి. వారికి చిన్న చిన్న పనులు నేర్పుతుండాలి. పనిచేసే క్రమంలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటారు. ఇది వాళ్ల మానసిక ఎదుగుదలకూ దోహదం చేస్తుంది. పనిచేసే క్రమంలో పిల్లలను గమనించడం ద్వారా వారి మానసిక స్థితిగతులను, భావోద్వేగాలనూ తెలుసుకునే వీలు ఉంటుంది. పిల్లలకు వారి అనుభవాల ఆధారంగా కథలు చెప్పడం నేర్పించాలి. దీనివల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. వారిలోని లోపాలను వారు అధిగమించగలుగుతారు. పిల్లలు సరిగ్గా కమ్యూనికేట్ చేయడానికి, ఎమోషనల్ డెవలప్‌మెంట్ కోసం.. తల్లిదండ్రులు పిల్లలతో ఆరోగ్యకరమైన, దృఢమైన బంధాన్ని ఏర్పరచుకోవాలి. పిల్లలు ఏవైనా ప్రశ్నలు అడిగినపుడు విసుగు తెచ్చుకోకుండా, సమాధానాలు చెప్పటం వల్ల వారికి కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలం పెరుగుతుంది. వాళ్లు కొత్త విషయాలు తెలుసుకుంటున్న కొద్దీ వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఏమైనా అడిగినపుడు తిట్టి, కొట్టి నిశ్శబ్దంగా కూర్చోబెడితే వారు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతారు. ఇది అలాగే కొనసాగితే వారి అభివృద్ధికి మీరే అడ్డుతగిలినట్టు అవుతుంది.



# మష్రూమ్ కాఫీ.. హెల్దీ ప్రయోజనాలెన్నో

వేడివేడి నురగలు కక్కే కాఫీ గొంతు దాటనిదే చాలామందికి రోజు ప్రారంభం కాదు. కొందరికైతే గంటకోసారి కాఫీరాగం పలక్క పోతే విసుగు పుడుతుంది. మెదడును ఉత్తేజపరచడంలో కాఫీ ఔష ధంగా పనిచేస్తుంది. ఉదయాన్నే ఫిల్టర్ కాఫీ, మధ్యాహ్నానికి ఇన్‌స్ట ంట్ కాఫీ, సాయంత్రం మోచా కాఫీ ఇలా విడతల వారీగా రకర కాల కాఫీలు టేస్ట్ చేస్తుంటారు. ఈ రకాల్లో ఒకటి మష్రూమ్ కాఫీ. పుట్టగొడుగును ఎక్కువగా కూరలు, పిజ్జాల్లో సీజనింగ్‌గా వాడతారని తెలిసిందే. కానీ వీటితో చేసే కాఫీ కూడా చాలా ప్రత్యేకం. దీంతో పలు ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయి. మష్రూమ్ కాఫీ ఆందోళన, ఒత్తిడి తగ్గిస్తుంది. ఈ కాఫీలో అడాప్టోజెనిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి ఒత్తిడిని తగ్గించేందుకు దోహదపడతాయి. పుట్టగొడుగుల కాఫీ తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల బారినపడేవారు తరచూ ఈ కాఫీ తాగడం మేలు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు చర్మ, జుట్టు సమస్యలను నివారిస్తాయి. మష్రూమ్ పౌడర్ సూపర్ మార్కెట్, ఆన్‌లైన్‌లోనూ లభిస్తుంది. చక్కెర, ఇన్‌స్టంట్ కాఫీ పౌడర్, పాలు కలిపి ఆ తర్వాత మష్రూమ్ పౌడర్ కలిపితే చాలు.. వేడివేడి మష్రూమ్ కాఫీ రెడీ!

## ప్రయోగాలతోనే ప్రయాణం



అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'పుష్ప-2' (ది రూల్) కోసం దేశవ్యాప్తంగా ప్రేక్షకులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆగస్ట్ 15న ఈ చిత్రం విడుదలకానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'పుష్ప' చిత్రంలో తాను పోషించిన స్మగ్లర్ పుష్పరాజ్ పాత్ర గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు అల్లు అర్జున్. స్మగ్లర్ పాత్ర అంటే నెగెటివ్ కోణంలో చూస్తారని, అయితే తన క్యారెక్టర్ ప్రభావం మాత్రం ప్రేక్షకులపై పడలేదని అల్లు అర్జున్ తెలిపారు. 'సుకుమార్ ఈ సినిమా కథ చెబుతూ స్మగ్లర్ పాత్ర అన్నప్పుడు అస్సలు టెన్షన్ పడలేదు. ఎందుకంటే ఒకప్పటితో పోలిస్తే ఎర్రచందనం స్మగ్లింగ్ బాగా తగ్గింది. పైగా కథానేపథ్యం కూడా 80వ దశకం లోనిది. అందుకే నా పాత్రను ఎవరూ స్ఫూరిగా తీసుకుంటారని అనుకోలేదు. ప్రేక్షకులు చాలా తెలివిగా ఆలోచిస్తారు. సినిమాను సినిమాలాగే చూస్తారు' అని అల్లు అర్జున్ పేర్కొన్నారు. నటుడిగా తాను ప్రయోగాలకు పెద్దపీట వేస్తానని, 'పుష్ప' వంటి గొప్ప కథా విస్తృతి వున్న పాత్ర ఇప్పటివరకు రాలేదని, కమర్షియల్ చిత్రాల్లో కూడా నటుడిగా కొత్తగా ఆవిష్కరించునే ప్రయత్నంలో ఉన్నానని అల్లు అర్జున్ అన్నారు.

## అక్షయ్ సరసన కీర్తి సురేష్



టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న హీరోయిన్లు చాలా మంది బాలీవుడ్ లో కూడా ఆఫర్స్ ను అందుకుంటున్నారు%ొ% కొందరు అక్కడ నిలుపుకోవాలని ట్రై చేస్తుంటే మరికొందరు మాత్రం వరుస ఆఫర్స్ ను అందుకుంటూ బిజీగా ఉన్నారు. అందులో రష్మిక మందన్న తగ్గేదేలే అంటుంది.. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా ఆ లిస్టులోకి చేరింది.. బాలీవుడ్ లో మరో ఆఫర్ ను పట్టేసింది. ఎప్పుడు పద్ధతిగా కనిపించే కీర్తి సురేష్ ఈ మధ్య గ్లామర్ డోస్ పెంచేసింది.. ప్రస్తుతం ఈ చిన్నది తెలుగు, తమిళ్ తో పటు బాలీవుడ్ లోనూ నటిస్తుంది. బాలీవుడ్ లో కీర్తిసురేష్ ప్రస్తుతం వరుణ్ ధావన్ తో కలిసి బేబీ లో నటిస్తుంది. ఈ షూటింగ్ త్వరలోనే ప్రారంభంకానుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో ఆఫర్ అందుకున్నట్లు తెలుస్తుంది.. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ సినిమాలో ఛాన్స్ కొట్టేసినట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో నిజమేంత ఉందో తెలియదు కానీ ఈ వార్త నిజమైతే కీర్తిసురేష్ క్రేజ్ బాలీవుడ్ లో పెరగడం ఖాయం. ప్రియదర్శన్ అక్షయ్ కుమార్ తో ఓ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ హారర్ కామెడీ నేపథ్యంలో ఉంటుందని తెలుస్తోంది. ఈ మూవీలో హీరోయిన్ గా అలియా భట్, కియారా అద్వానీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.. వాళ్ళతో పాటు కీర్తి సురేష్ కూడా ఉందనే వార్త చక్కర్లు కొడుతుంది.

# షరతులు వర్తిస్తాయి



సినిమాలకు అంగీకరించే ముందు కథానాయికలు కొన్ని కండిషన్స్ పెట్టడం సహజమే. ముఖ్యంగా అగ్ర నాయికలు ఈ విషయంలో మరింత పట్టుదలతో ఉంటారు. బాలీవుడ్ అగ్ర కథానాయిక సోనాక్షి సిన్హా తెరపై బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి అస్సలు అంగీకరించదట. చిన్న ముద్దు సీన్ కూడా ఉండటానికి వీల్లేదని చెబుతుందట. కెరీర్ ఆరంభం నుంచి ఈ నియమాన్ని పాటిస్తున్నాని చెప్పుకొచ్చిందీ అమ్మడు. 'నా కెరీర్‌లో 30కి పైగా సినిమాలు చేశాను. ఇప్పటివరకు ఒక్క శృంగార సన్నివేశంలో కూడా నటించలేదు. బోల్డ్ సీన్స్ అస్సలు ఉండొద్దని దర్శకనిర్మాతలకు ముందే చెబుతాను. ఒకవేళ షూటింగ్ మధ్యలో అలాంటి సీన్స్ చేయాలని రిక్వెస్ట్ చేసినా ఒప్పుకోను. అవసరమైతే సినిమా నుంచి తప్పుకుంటాను కానీ అలాంటి దృశ్యాల్లో నటించడానికి దూరంగా ఉంటాను. ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదు. దర్శకనిర్మాతలు నేను పెట్టే కండిషన్స్‌కు అంగీకరించినప్పుడే సినిమాకు సైన్ చేస్తాను' అని చెప్పింది సోనాక్షి సిన్హా. సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో ఆమె నటించిన 'హీరామండీ' సిరీస్ ప్రస్తుతం అందరిని ఆకట్టుకుంటున్నది.

## స్విమ్ సూట్ గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నేహా మాలిక్



## అందమే ఆమె ఐశ్వర్యం



తెలుగు, తమిళ్, మలయాళం కన్నడ భాషల్లో నటించి ముద్దుగుమ్మ ఐశ్వర్య మీనన్. తమిళ సినిమా కాదలిల్ సోదప్పువదు ఎప్పడి సినిమాతో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఐశ్వర్య మీనన్ తెలుగు లో లవ్ ఫెయిల్యూర్ లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలుగు లో ఖిలాడీ సినిమాతో చాలా కాలం తర్వాత రీ ఎంట్రీ ఇచ్చింది. అయితే అదృష్టం కలిసి రాకపోవడంతో ఆ సినిమా నిరాశ పరిచింది. దాంతో మళ్లీ తెలుగు లో ఈ అమ్మడికి ఆఫర్లు రాలేదు. అయినా కూడా ఏమాత్రం తగ్గకుండా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తుంది. కన్నడ , తమిళ భాషల్లో వరుసగా సినిమా ఆఫర్లు దక్కించుకుంటున్న ఈ అమ్మడు ముందు ముందు మళ్లీ తెలుగు లో నటించాలని కోరుకుంటున్నట్లుగా ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. తాజాగా నెట్టింట ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఐశ్వర్య మీనన్ వార్తల్లో నిలిచింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038